క్లుప్తంగా

బాలల హక్కులు కాపాడాలి



మరికల్: రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డిని శనివారం ఉమ్మడి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ధన్వాడ సింగిల్ విండో చైర్మన్ వెంకట్రామారెడ్డి, బీఆర్‌ఎస్ బీసీ విభాగం మరికల్ మండల అధ్యక్షుడు గాదం మల్లేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలలు, మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో జల్దిబిందె కార్యక్రమం



మాగనూర్: మండలంలోని కొత్తపల్లిలో వెలసిన ఆంజనేయస్వామికి జల్దిబిందె ఉత్సవాన్ని శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులంతా కాలినడక కృష్ణ మండలంలోని కృష్ణానదికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నది నుంచి తీసుకొచ్చిన జలాలతో ఆలయంలో పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మూడు రోజుల పాటు జాతర ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

ఇసుక డంపు సీజ్

కొత్తపల్లి: మండలంలోని భూనీడు వాగు సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను శనివారం కొత్తపల్లి రెవెన్యూ సిబ్బంది మద్దూరు పోలీసులతో కలిసి దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన ఇసుక 10 ట్రాక్టర్ల వరకు ఉంటుందని మద్దూరు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. వాగు పరిసరాల్లో ఇసుకను డంపులుగా ఏర్పాటు చేసుకొని రాత్రి వేళలో తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు రెవెన్యూ, పోలీసులతో కలిసి దాడులు చేసినట్లు తెలిపారు.

టమాటా రైతులకు ధరాభారం



దామరగిద్ద: ఆరుగాలం కష్టపడి పండించిన టమాటాకు మార్కెట్‌లో మద్దతు ధర లేకపోవడంతో పండిన పంటను మార్కెట్‌కు తరలించిన రవాణా ఖర్చులు సైతం రాని దుస్థితి నెలకొంది. ఒక్కో బాక్స్ (20 కేజీలు) రూ.800 పలికే టమాట, ప్రస్తుతం రూ.వంద కూడా ధర లభించకపోవడంతో కూలీలు, రవాణా చార్జీలకు కూడా సరిపోవడం లేదని రైతులు వాపోతున్నారు. మద్దెల్‌బీడ్‌లో కంపిలి లింగప్ప అనే రైతు పొలంలో టమాల పంట దిగుబడి టన్నుల కొద్ది వస్తుంది. కానీ మార్కెట్‌కు తరలిస్తే కనీస రవాణా ఖర్చులు కూడా రావడం లేదని వాపోతున్నాడు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో తన ద్విచక్ర వాహనానికి అటు మూడు, ఇటు మూడు బాక్స్‌లతో పాటు పైన రెండు బాక్స్‌లను అమర్చి మార్కెట్‌కు తరలిస్తూ రవాణా చార్జీలను మిగుల్చుకొని, పెట్టుబడులను రాబట్టుకుంటున్నాడు.

అధికారుల నిర్లక్ష్యంతో ఇసుక అక్రమ రవాణా

కొత్తపల్లి: నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని భూనీడు, నిడ్జింత, దుప్పటి గట్టు, పెద్దాపూర్, లింగాల్‌చేడ్, నందిగామ, తిమ్మారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన ఇసుక వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా పగలు, రాత్రి అని తేడా లేకుండా వాగుల్లో నుంచి యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. మండలంలో ప్రభుత్వ అనుమతులతో 'మన ఇసుక మన వాహనం' యాప్‌లో అనుమతులు తీసుకున్న లబ్ధిదారులకు చేరాల్సిన ఇసుక పక్కదారి పడుచున్నట్లు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలువురు లబ్ధిదారులు మాట్లడుతూ అధికారులు, పోలీసుల పర్యవేక్షణ లేక ఇసుక అక్రమంగా కొనసాగుతుందని, అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని తూతూమంత్రంగా కేసులు నమోదు చేసి వదిలేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై మద్దూరు ఎస్ఐ విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా.. అనుమతులు లేకుండా వాగుల్లో నుంచి ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేసి, ట్రాక్టర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.



జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్



బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎస్పీ యోగేష్ గౌతమ్



ఊట్కూరులో..



మరికల్‌లో..

జగ్జీవన్‌రాం సేవలు చిరస్మరణీయం

సాక్షి, నెట్‌వర్క్: దేశ తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అధికారులు, ప్రజాప్రతినిధులు, పలువురు వక్తలు కొనియాడారు. శనివారం జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల రాజ్యాధికార పితామహుడిగా పేర్కొంటూ దేశానికి జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు.

■ సామాజిక అసమానతలకు ఎదురు నిలిచి, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘ సంస్కర్త, భారతదేశ మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం సేవలు మరవలేనివని ఎస్పీ యోగేష్‌గౌతమ్ అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో పోలీసులతో కలిసి బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ఐ నరసింహ, సీఐ శివశంకర్, ఎస్ఐ సునీత, ఎస్బీ డీసీఆర్‌బీ, ఐటీ కోర్ స్టాఫ్, ఆర్మ్‌డు రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు.

■ నారాయణపేట జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్ (కాంగ్రెస్ పార్టీ కార్యాలయం)లో పట్టణ అధ్యక్షుడు ఎండీ సలీం ఆధ్వర్యంలో, బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోట్ల రవీందర్‌రెడ్డి, యూసుఫ్‌తాజ్, బాలు పవర్, ఎరుకలి వెంకటయ్య, అఖిల్‌రెడ్డి, పల్ల అనిల్, సంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్, పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, నాయకులు ఆశప్ప, నందు నామాజీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్‌కుమార్, అడ్వకేట్ నారాయణ, దళిత సంఘం నాయకులు బుల్లెట్ రాజు, బలరాం తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో జగ్జీవన్‌రాం జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

■ మక్తల్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం, జగ్జీవన్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేరువేరుగా కాలనీల్లో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ గణేష్‌కుమార్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, రవికుమార్, కావలి తాయప్ప, మారెప్ప, రాజుల ఆశిరెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ నర్వ మండల కేంద్రంలో తహసీల్దార్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనువాసులు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఆర్ఐ ఆశాబీ, సర్వేయర్ రంగయ్య, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య, పాష పాల్గొన్నారు.

■ మరికల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జగ్జీవన్‌రాం పేరిట చలివేంద్రం ఏర్పాటు చేశారు. రామస్వామి, శివ, నర్సిములు, బాలరాజ్, వెంకటేష్, రాజు, మాసన్న, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

■ మాగనూర్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, మారెప్ప, మహదేవ్, వాబయ్య, శ్రీకాంత్, రాము, అవిడప్ప, లక్ష్మణ్, హన్మంతు, శివ తదితరులు పాల్గొన్నారు.

■ మద్దూరులోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నర్సింహారెడ్డి, ఎంపీఓ రామన్న, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది కృష్ణ, తిరుపతిరెడ్డి, అనంతయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

■ ఊట్కూరులోని చెక్‌పోస్టు వద్ద జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరిపించారు. ఆజమ్మ, కొండన్ గోపాల్, ప్రసాద్‌రెడ్డి, దుర్గం శ్రీనివాస్, శంకర్, నారాయణ ఉన్నారు.

■ కోస్గి శివాజీ చౌరస్తాలోని బసవేశ్వర విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రాం చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్, వెంకటేష్, భాస్కర్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

■ ధన్వాడ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోవర్ధన్‌గౌడ్, ఉదయభాను, నర్సిములు, రాంచంద్రయ్య, మల్లయ్య, శివరాజు, వెంకట్‌రెడ్డి, రాజు, కశయ్య, రాజు ఉన్నారు.

■ దామరగిద్ద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సప్ప, వెంకటప్ప, బర్ల ఆనంద్, లక్ష్మప్ప, బాబు, వెంకటప్ప, ఆంజిలప్ప, రఘు, బాబు, ఖాజా, హన్మంతు పాల్గొన్నారు.



దామరగిద్దలో..



ధన్వాడలో..



కోస్గిలో..



మద్దూరు తహసీల్దార్ కార్యాలయంలో..



మాగనూర్ అంబేద్కర్ చౌరస్తాలో..



నర్వ తహసీల్దార్ కార్యాలయంలో..



సీవీఆర్ భవన్‌లో..

'సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి'



కాన్‌కుర్తిలో..



పెద్దచింతకుంటలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ అనిల్‌కుమార్

మరికల్: రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని పెద్దచింతకుంట, వెంకటాపూర్, పస్పుల గ్రామాల్లో శనివారం తహసీల్దార్ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, నాయకులు సూర్యమోహన్‌రెడ్డి, రవిగౌడ్, రఘు, విజయ్‌కుమార్‌రెడ్డి, జయమ్మ, బుచ్చిరెడ్డి, అంజల్‌రెడ్డి, దేవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: సన్న బియ్యం నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని వర్కూర్ గ్రామంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ తిప్పయ్య, భీమప్ప, మొగులప్ప, దండు ఆనంద్, నర్సింహ, కిష్టారెడ్డి, రామ్, వెంకటప్ప, రవి, రాంచందర్‌గౌడ్, నర్సప్ప, వాబయ్య, మురళీగౌడ్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని కాన్‌కుర్తిలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక రేషన్ డీలర్ అమూల్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిచారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బస్వరాజ్, పట్టణ అధ్యక్షుడు శేరి సదర్శన్‌రెడ్డి, బసిరెడ్డి, గౌస్‌ఖాన్, గోపాల్‌రెడ్డి, శ్రావన్, నారాయణ, రాములు, సాయిబన్న, కడ్లప్ప, వెంకటప్ప, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి



పెద్దకడ్మూర్‌లో శ్రీరామనవమి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం



కోస్గిలో స్వామివార్ల విగ్రహాలను సిద్ధం చేస్తున్న పూజారి

కోస్గి: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించనున్న సీతారాముల వివాహ మహోత్సవ వేడుకలకు పట్టణంలోని రామాలయం ముస్తాబైంది. ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి రంగులు వేయించి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆదివారం 11:35 గంటలకు అభిజిత్ లగ్నంలో సీతారాములకు వివాహం చేయనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధి చల్ల శ్రీరాములు తెలిపారు. అనంతరం ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6:30 గంటలకు పల్లకీసేవ చేస్తారన్నారు.

నర్వ: మండల కేంద్రంతో పాటు యాంకి, పెద్దకడ్మూర్, రాంపూర్, పాథర్చేడ్, రాయికోడ్, జంగారెడ్డిపల్లి, బెక్కర్‌పల్లి, ఉందేకోడ్, కల్వాల్, సీపూర్ గ్రామాల్లో ఆంజనేయ, రామాలయాలను ముస్తాబు చేశారు. సుప్రభాతం, ఆంజనేయస్వామి పంచామృతాభిషేకం, సీతారాముల విగ్రహాల ఊరేగింపు, అభిజిత్ లగ్నంతో సుమూహుర్తం, అనంతరం అన్నప్రసాద వితరణ, సాయంత్రం శోభయాత్ర, కార్యాక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆత్మకూర్: శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించే సీతారాముల కల్యాణోత్సవానికి ఆత్మకూర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లు చేశారు. కల్యాణోత్సవంలో భాగంగా పందిరి, హోమం, అభిషేకం, ఎదుర్కోళ్లు కార్యక్రమాలను ప్రముఖ వేదపండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం 12:15 గంటలకు పుశ్యమి నక్షత్రయుక్త అభిజిత్ లగ్న శుభపుష్కరాంశమున సీతారాముల కల్యాణోత్సం జరుగుతుందని వేదపండితులు తెలిపారు. గ

అమరచింత: పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయ ఆవరణంలోని సీతారాముల కల్యాణం జరిపించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉత్సవంలో పాల్గొనే భక్తులకు పట్టణానికి చెందిన ప్రముఖ జరీ చీరల వ్యాపారి మహాంకాళి శ్రీనివాసులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపడుతున్నారు.

రోడ్డు పక్కన నాటిన మొక్కల దగ్ధం



రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు దగ్ధమైన దృశ్యం

ధన్వాడ: రోడ్డుకు ఇరువైపులా ప్రతి సంవత్సరం అధికారులు మొక్కలు నాటడం.. పక్కన ఉన్న పొలం ఉన్న రైతులు పంట వ్యర్థాలను కాల్చే సమయంలో అవి దగ్ధమవడం పరిపాటిగా మారింది. ధన్వాడ మండల కేంద్రం నుంచి కిష్టాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో మోడల్ పాఠశాల సమీపంలో రోడ్డుపై పూర్తిగా మొక్కలను కాల్చివేశారు. దీంతో గతేడాది నాటిన మొక్కలు పూర్తిగా అగ్గికి ఆహుతయ్యాయి. అయినా అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ధన్వాడ నుంచి కిష్టాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డు పక్కన మంటలు పెట్టడంతో వాటి నుంచి వచ్చిన పొగ కారణంగా రోడ్డు కనిపించకపోవడంతో బైకు. ట్రాక్టర్ ఢీకొన్నాయి. దీంతో బైకుపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు కాళ్లు విరిగిపోయాయి. అటుగా వెళ్తున్న ప్రయాణికులు వారిని జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయంపై ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్ఐ రమేష్ తెలిపారు. ప్రమాదానికి గురైన యువకులు మరికల్ గ్రామానికి చెందిన వారని పేర్కొన్నారు.

గొప్పలు చెప్పకోవడం మానుకోవాలి

గండేడ్: ఏడాదిన్నరగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం మానుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ మండలాధ్యక్షుడు ప్రభునాయక్ అన్నారు. శనివారం మండలంలోని కప్లాపూర్, లింగాయిపల్లి గ్రామాల్లోని రేషన్ షాపులపు సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం గరీబ్ కల్యాణ్ యోజన పథకం ద్వారా బియ్యం ఇస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు చెపుతున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల కిలోల సన్న బియ్యం ఇస్తే దానికి ఒక్క కిలో రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఇస్తూ తామే ఇస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు. ప్రతి రేషన్‌షాపులో ప్రధాని మోదీ ఫోటో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నరేందర్, కృష్ణయ్య, శ్రీనివాస్‌గౌడ్, నర్సయ్య, మల్లేష్, రాములు, కేశవులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మాగనూర్: రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన మాగనూర్ మండలంలోని మందిపల్లి రైతువేదిక వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు చేసే కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ గ్రేడ్ వడ్లకు రూ. 2,320, బీ గ్రేడ్ వడ్ల రూ. 2,300గా చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ వస్తుందని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ సురేష్‌కుమార్,



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు, అధికారులు

ఇన్‌చార్జ్ ఏపీఎం గంగాధర్, ఏఓ పోలప్ప, మార్కెట్ డైరెక్టర్ శంకర్‌లింగం, నాయకులు శివరాంరెడ్డి, రవి, రంగప్ప, వెంకటేష్ చారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జాతర కమిటీ ఎన్నిక



అంబేడ్కర్ జాతర మండల కమిటీ సభ్యులు

మద్దూరు: మండల అంబేడ్కర్ 3వ జాతర కమిటీని శనివారం మద్దూరులో జిల్లా అధ్యక్షుడు హహేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుబాయి కృష్ణ, గౌరవాధ్యక్షుడిగా దాసు, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్‌కుమార్, మణికంఠ, సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పొన్నయ్య, కోశాధికారిగా బాలరాజు, సహాయ కార్యదర్శిగా చెన్నప్ప, భీంరాజ్, ప్రచార కార్యదర్శులుగా మోహన్, శేఖర్, కేశవులు, సలహాదారులుగా నాగరాజ్, సాయిలు, హన్మంతు, సోషల్ మీడియా విభాగం కృష్ణ, వంశీ, నరేష్ నియమించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నయ్య, హన్మంతు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మకు నాయకుల శుభాకాంక్షలు



సీతమ్మను సన్మానిస్తున్న అమరచింత కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట రూరల్: బాలల సంరక్షణ హక్కుల కమిటీ రాష్ట్ర చైర్‌పర్సన్‌గా ఇటీవలే నియమితులైన మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డిని శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీసీ కుంట మండలంలోని పర్కాపూర్‌లోని ఆమె నివాసంలో కలిసి పూలబొకేను ఇచ్చి శాలువాలతో సత్కరించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కుమారులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సీతమ్మకు సీఎం రేవంత్‌రెడ్డి సముచిత గౌరవం కల్పించారని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్, పి.కృష్ణారెడ్డి, ఎన్‌జీ బోయేజ్, డాక్టర్ పీజీ బాబు, శ్రీనివాస్‌రెడ్డి, శరత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్: బాలల హక్కుల పరిరక్షణ రాష్ట్ర కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు అభినందించారు. శనివారం పర్కాపురంలోని ఆమె నివాసంలో సీతమ్మను ఆత్మకూర్ మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, ఎస్డీడీ శ్రీనివాసులు, అశోక్‌రావు, శ్రీనివాసరావు, గాలిపంపు శ్రీను, కోట్ల వెంకటేష్, తిరుపతయ్యగౌడ్, బుచ్చన్న, కుమార్, వడ్డెవెంకటన్న, చింతలన్న, రవి తదితరులు ఉన్నారు.

అమరచింత: కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డిని అమరచింత మండల కాంగ్రెస్ నాయకులు శనివారం కలిసి సత్కరించారు. నియోజక వర్గ అభివృద్ధితో పాటు పార్టీ అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రతి ఒక్కరిని ఆదరించి వారి అభ్యున్నతికి చేయూత నివ్వాలని కోరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు తిరుమలేష్, మహాంకాళి విష్ణు, జుబేర్ ఆహ్మద్, విష్ణుయాదవ్, దేవరకొండ మోహన్, మన్నన్, బాలరాజ్ పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 96180 86349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
నారాయణపేట జి. వెంకటేష్ గౌడ్ - 96666 52077
మక్తల్ మల్లేష్ - 83099 46853
కోస్గి కె. రమేష్ - 99486 98552

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

సయ్యద్ జావిద్ అలి : 90109 62007